క్లుప్తంగా

అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే చర్యలు


మాట్లాడుతున్న ఎస్ఐ అలీ షరీఫ్

మునగపాక: దీపావళి సందర్భంగా అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే చర్యలు తప్పవని మునగపాక ఎస్ఐ మహమ్మద్ ఆలీ షరీఫ్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బహిరంగంగా మందుగుండు విక్రయాలు జరపడం నేరమన్నారు. మహిళా పోలీసులు గ్రామాల్లో తిరుగుతూ ఉంటారని వారికి ప్రజలు సహకరించాలన్నారు. ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా ఉపేక్షించేది లేదని తెలిపారు.

ఒంపోలు, అరబుపాలెంలలో వ్యవసాయశాఖ ఏడీ పర్యటన


వరి పైరును పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ ఏడీ డాక్టర్ రామారావు

మునగపాక: మండలంలోని ఒంపోలు, అరబుపాలెం తదితర గ్రామాల్లో వరి పొలాలను శుక్రవారం అనకాపల్లి డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రామారావు పరిశీలించారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా వరిపైరు పరిస్థితులను అధ్యయనం చేసేందుకు ఆయన గ్రామాల్లో పర్యటించారు. వరికి తెగుళ్ల ఆశించినట్టు గుర్తించిన ఆయన, నివారణకు సంబంధించి రైతులకు పలు సూచనలు చేశారు. అక్కడ నుంచి మునగపాక ఆర్‌బీకే కేంద్రానికి వచ్చి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి సీహెచ్ జ్యోత్స్నకుమారి, వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మి, వీఏఏ సత్య రవిరాజ్ పాల్గొన్నారు.

వంట పాత్రల అందజేత


వంట పాత్రలు అందజేస్తున్న నాయకులు

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని హరిపాలెం ఉన్నత పాఠశాలలో శుక్రవారం జగనన్న గోరుముద్ద వంట పాత్రలను పాఠశాల ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు సర్పంచ్ భర్త ఎం.సూర్యనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రవి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా రక్షణ భేరిపై ప్రచారం


ప్రచారం చేస్తున్న సీపీఎం నాయకులు

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని పూడిమడక,కుమార పురం గ్రామాల్లో సీపీఎం నాయకులు ప్రజా రక్షణ భేరిపై ప్రచారం చేశారు. విజయవాడలో నిర్వహించనున్న కార్యక్రమానికి ప్రజలంతా హాజరు కావాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ పనులు ఆపాలని వినతి


వినతిపత్రం అందిస్తున్న కోటేశ్వరరావు, దేముళ్లు

రాంబిల్లి: నేవీ ప్రహరీ పనులను నిలిపివేయాలని సీఐటీయూ నాయకులు కోటేశ్వరరావు, దేముడునాయుడు, పెదకలవలాపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు రావి దేముళ్లు కోరారు. ఈ మేరకు వీరు ఆర్డీవో కార్యాలయ ఇన్‌చార్జ్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. తమ జిరాయితీ భూముల్లో ప్రహరీ పనులు చేస్తున్నారని, సర్వే చేసిన తర్వాతే ఈ పనులు చేయాలని రావి దేముళ్లు డిమాండ్ చేశారు.

సీఎం జగన్ పాలనలో అందరికీ అభివృద్ధి ఫలాలు

'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో నాయకులు


పూడిమడకలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు


సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్


పథకాల గురించి వివరిస్తున్న ఎంపీపీ గోవింద్, యలమంచిలి పట్టణ అధ్యక్షుడు యల్లయ్యదొర


ఎన్‌టీఆర్ కాలనీలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి

పాయకరావుపేట: రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చింది ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. మండలంలోని వెంకటనగరంలో శుక్రవారం జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు.గడచిన నాలుగున్నర సంవత్సరాల్లో గ్రామాల్లో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కోట్లాది రూపాయలు మంజూరు చేశారని చెప్పారు. పార్టీలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. అందువల్లే మళ్లీ మనందరం జగన్ మోహన్ రెడ్డినే గెలిపించాలన్నారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలు, బడుగులు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా జగన్‌మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో మళ్ల జగన్ మోహన్ రెడ్డినే సీఎంగా గెలిపించాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజల వద్దకే వస్తున్నాయని చెప్పారు. అంతకుముందు సంక్షేమ అభివృద్ధి లబ్ధి ఫ్లెక్సీని ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి దేవవరపు రాజేష్ ఖన్నా, జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు మాతా గురునాథరావు, బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు పక్కుర్తి లోవకుమార్, బోడపాటి గోవిందు, వైస్ ఎంపీపీ పల్లేల స్వామి, వైఎస్సార్ సీపీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి వై.అన్నవరం, సర్పంచ్‌లు కోడ కోటేశ్వరరావు, మేడిశెట్టి రామగోవిందు, గెడ్డమూరి శ్రీనివాసరావు, పన్నీరు బాబ్జి, వ్యవసాయ సలహా మండలి మండల అధ్యక్షుడు దేవవరపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి: సంక్షేమం,అభివృద్ధి కొనసాగేందుకు ఆంధ్రప్రదేశ్‌కి మరోసారి జగన్ కావాలని, రాష్ట్రంలో ప్రతి పేద వాడి ముఖంలో చిరునవ్వు అలాగే కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి రావాలని ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ అర్రెపు గుప్తా, యలమంచిలి పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొల్లి త్రినాథ్ అన్నారు. శుక్రవారం యలమంచిలి పట్టణంలో ఎన్టీఆర్ కాలనీ, మండలంలో జంపపాలెం లైనుకొత్తూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బోర్డులు వైఎస్సార్‌సీపీ జెండాలు ఆవిష్కరించారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చేందుకు తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు యల్లపు శ్రీరాములు,యల్లపు మహేష్,శిలపరశెట్టి గణేష్, ఆడారి సోమునాయుడు, ఈశ్వరరావు, రమేష్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు షేక్ సయ్యిద్ బీబీ పాల్గొన్నారు.

డిస్‌ప్లే బోర్డుల ఆవిష్కరణ

రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో అందరికీ సంక్షేమ లబ్ధి చేకూరిందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అన్నారు.పట్టణంలో ఎన్టీఆర్ కాలనీలో శుక్రవారం ఆమె మున్సిపల్ కమిషనర్ కె.కొండలరావుతో కలసి పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు.అనంతరం ఆమె స్థానిక ప్రజలతో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డినిమళ్లీ సీఎంను చేసేందుకు అందరూ ఆశీర్వదించాలని కోరారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరావు,అర్రెపు గుప్తా, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మండలంలో లైనుకొత్తూరు గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఎంపీడీవో అప్పలనాయుడుతో కలసి ఎంపీపీ బోదెపు గోవింద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీపీ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్‌తో కలసి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. మండల వైఎస్సార్ సీపీ నాయకులు సేనాపతి రాము, తహసీల్దార్ రాణీ అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

మునగపాక: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించి, జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం కావడం తథ్యమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని తోటాడలో ఇంటింటికీ వెళ్లి బుక్‌లెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు, ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నేతలు దొడ్డి బాలాజీ, షేక్ ఇస్మాయిల్, మళ్ల ఈశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పిల్లి కనకలక్ష్మి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీనే గెలిపించాలని అచ్యుతాపురం జెడ్పీటీసీ లాలం రాంబాబు తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకుకావాలంటే కార్యక్రమాన్ని పూడిమడకలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. రాత్రి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పథకాల గురించి వివరించారు. కో ఆప్షన్ జెడ్పీటీసీ నర్మాల కుమార్, దుప్పుతూరు సర్పంచ్ దేశంశెట్టి శంకర్‌రావు, ఎంపీపీ భర్త కోన బుజ్జి, సర్పంచ్ చేపల సుహాసిని, చేపల వెంకటరమణ, ధనరాజ్, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి: మండలంలోని దేవవరం, గొడిచర్ల గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించారు. గురువారం రాత్రి పల్లెనిద్ర చేసి, శుక్రవారం ఉదయం మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, సర్పంచ్ రాఘవకుమారి నర్సింహమూర్తిల ఆధ్వర్యంలో దేవవరంలో ఇంటింటికీ వెళ్లి 2014 చంద్రబాబు ఇచ్చిన హామీలు, 2019లో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను చదవివినిపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మునుకుర్తి వీర్రాజు, ఆటో రాజు, గొర్లరమణ, డి.తాతబ్బాయి తదితరులు మాట్లాడుతూ పలు సంక్షేమ పథకాలు అమలు చేసిన జగనన్నే మళ్లీ రావాలని కోరుకుంటున్నామంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేగేశ్న చంటి రాజు, ఎంపీటీసీలు లొడగల చంద్రరావు, బచ్చలరాజు, సింహాచలం దేవస్థానం డైరెక్టర్ శేషారత్నం, జేసీఎస్ జిల్లా కన్వీనర్ సూరాకాసులగోవిందు, మాజీ ఎంపీటీసీ దండుబలరామరాజు, పార్టీ సీనియర్ నాయకులు అంగరాజు పెద రాము, జి బాబూరావు తదితరులు పాల్గొన్నారు. గొడిచర్లలో సర్పంచ్ అల్లుపార్వతి రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, ఎంపీటీసీ నిట్ల గోవిందు తదితరులు పాల్గొన్నారు. సచివాలయం వద్ద సమావేశం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చేక నాలుగేళ్లలో గ్రామంలో చేపట్ని అభివృద్ధి పనుల వివరాలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి పొడగట్ల పాపారావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, సింహాచలం బోర్డు డైరెక్టర్ శేషారత్నం, జేసీఎస్ మండల కన్వీనర్ వియ్యపు శ్రీను, బూత్‌కమిటీ ఇన్‌చార్జ్ నల్లల రామకృష్ణ, వెలగావెంకటశివ, బాబూరావు తదితరులు పాల్గొన్నారు టీడీపీ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ వైబోయిన రమణ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ పింఛన్లు బాగా అందుతున్నాయని, జల్‌జీవన్ మిషన్ పనులు బాగా జరుగుతున్నాయని చెప్పడం కొసమెరుపు.

కోటవురట్ల: దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమాన్ని అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు అన్నారు. చౌడువాడలో మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్ఎస్ సీతారామరాజుతో పాటు ఇతర నాయకులు గురువారం రాత్రి పల్లెనిద్ర చేశారు. శుక్రవారం ఉదయం గృహ సందర్శన నిర్వహించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. పందూరులో సచివాలయం వద్ద ఫ్లెక్సీని ఆవిష్కరించి, సంక్షేమ లబ్ధిని వివరించారు. వైస్ ఎంపీపీ ఆర్ఎస్ సీతారామరాజు, జెడ్పీటీసీ సిద్దాబత్తుల ఉమాదేవి, పార్టీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, సర్పంచ్‌లు చీకట్ల జగదీష్,గోపాలకృష్ణ, ఎంపీటీసీ పెట్ల రాంబాబు, పార్టీ నాయకులు ఎస్.వి.రమణమూర్తి, రమణ, చీకట్ల భాస్కరరావు, తేటకాయల నారాయణరావు, చీకట్ల వెంకట్, ఉగ్గిన ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి: మండలంలో పంచదార్లలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్, ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు , మండల సచివాలయ కన్వీనర్ కె.రామకృష్ణ తదితరులు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. మామిడివాడలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ , అభివృద్ధి పథకాలను వివరించి మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని కోరారు.


పందూరులో ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ డీవీఎస్ఎన్ రాజు, వైస్ ఎంపీపీ సీతారామరాజు


గొడిచర్లలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు


తోటాడలో బుక్‌లెట్‌లు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు


పంచదార్లలో మాట్లాడుతున్న పిన్నంరాజు కిషోర్

జగన్ మళ్లీ సీఎం అయితే మరింత మేలు


టి.సిరసపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

మునగపాక: జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం కావడం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఎమ్మెల్యే యూవీ రమణమూర్తిరాజు అన్నారు. ఎన్నికల హామీలన్నీ అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని టి.సిరసపల్లి సచివాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా సచివాలయ పరిధిలోని ప్రజలకు పలు పథకాల ద్వారా అందిన లబ్ధికి సంబంధించిన ఫ్లెక్సీని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించుకోవాలన్నారు. గత తెలుగుదేశం హయాంలో జరిగిన లబ్ధికి, వైఎస్సార్‌సీపీ హయాంలో జరిగిన లబ్ధికి తేడాను గమనించాలని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే జగన్‌మోహన్‌రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ద్వారా అందిన మేలును ప్రజలకు వివరించడంలో వలంటీర్లు ముఖ్యపాత్ర పోషించాలని చెప్పారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు ఆధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి నాగప్పారావు, ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, సచివాలయాల మండల కన్వీనర్ పొలిమేర గణేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహానేత రాజన్న విగ్రహం వద్ద ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, సుకుమారవర్మలు నివాళులర్పించి, పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

జగన్ పాలనకు వందశాతం మార్కులు


కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఎస్.రాయవరం: జగనన్న పాలనకు 100 శాతం మార్కులు గ్రామీణ ప్రజలు వేస్తున్నారని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. దార్లపూడిలోని సచివాలయం 2 లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ముందుగా సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు అందజేసిన సంక్షేమ పథకాల వివరాలతో ముద్రించి ఫ్లెక్సీని ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కాకర దేవి, ఎంపీపీ కోన లోవలక్ష్మి,వైఎస్సార్ సీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు,ఎంపీడీవో రామచంద్రమూర్తి, ఈవో పీఆర్డీ సత్యనారాయణ, ఎంపీటీసీలు పినపాల అప్పయ్యమ్మ,గుడాల దేవుడమ్మ, ఎస్.రాయవరం పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి అల్లాడ నాగరాజు, గృహసారథుల మండల కన్వీనర్ సందీప్, గ్రామ కన్వీనర్ బాబి, మాజీ జెడ్పీటీసీ కొింకోట నీలేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు నియామక పత్రాలు


వలంటీర్‌కు నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

మునగపాక: వలంటీర్లు అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే యూవీ రమణమూర్తిరాజు తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా సేవలందించాలన్నారు. మండలంలో నూతనంగా నియమితులైన వలంటీర్లకు ఆయన టి.సిరసపల్లిలో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రమణమూర్తిరాజు మాట్లాడుతూ తమకు కేటాయించిన 50 గృహాల ప్రజలకు మెరుగైన సేవలందించాలని చెప్పారు. అర్హతను బట్టి పథకాలు మంజూరు చేయాలని, ప్రభుత్వం ద్వారా అందే లబ్ధిని ప్రజలకు వివరించాలని తెలిపారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి నాగప్పారావు, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు, సచివాలయ మండల కన్వీనర్ పొలిమేర గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి


గవర్ల అనకాపల్లిలో ఔటర్ రింగ్ రోడ్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ జయలక్ష్మి, జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ

మునగపాక: ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ తెలిపారు. మండలంలోని గవర్ల అనకాపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఔటర్ రింగ్ రోడ్డును వారు గురువారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని చెప్పారు. సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు, ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, వైఎస్సార్‌సీపీ నేతలు దొడ్డి బాలాజీ, షేక్ ఇస్మాయిల్, మళ్ల ఈశ్వరరావు, సిరసపల్లి ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు తదితరులు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ అందరి బాధ్యత


యలమంచిలి రేంజ్ కార్యాలయంలో అమరులకు నివాళులర్పిస్తున్న సిబ్బంది

యలమంచిలి(అనకాపల్లి రూరల్): పచ్చని అడవులను సంరక్షించుకోవడం అందరి బాధ్యత అని యలమంచిలి అటవీ రేంజ్ పరిధి అధికారి అనిల్‌కుమార్ అన్నారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినం శుక్రవారం స్థానిక అటవీ కార్యాలయంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా విధినిర్వహణలో అమరవీరులైన అటవీశాఖ ఉద్యోగులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పట్టణంలోని ప్రధాన రహదారిపై అటవీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడారు. అడవులను రక్షించే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందిని స్మరించుకోవడం అందరి బాధ్యత అని యలమంచిలి ఫారెస్ట్ సెక్షన్ అధికారి బీవీ రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఎల్. విజయ్ కుమార్,ఎఫ్ఎస్‌వో ఎం.కృష్ణ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు మదీనా, వేణుకుమారి, గోవిందు, ప్రభాకరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రాల సందర్శనకు ఉచితంగా బస్సు సౌకర్యం


వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న మూలపేట ఉప సర్పంచ్ దేవీచంద్ర

మునగపాక: పేద భక్తులు పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు వీలుగా ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తున్న ఎంవీఆర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయని మూలపేట ఉప సర్పంచ్ మొల్లేటి దేవీచంద్ర అన్నారు. పుణ్యక్షేత్రాల సందర్శనకు మండలంలోని మూలపేట శివారు గంగాదేవిపేట నుంచి పలువురు భక్తులను శుక్రవారం ఉచితంగా బస్సులో తీసుకెళ్లాలరు. అన్నవరం సత్యనారాయణ స్వామి, సింహాచలంలోని సింహాద్రప్పన్న, రుషికొండ వద్ద కలియుగ దైవం శ్రీనివాసుడు, కనకమహాలక్ష్మి అమ్మవార్ల దర్శనాలను ఉచితంగా రవాణా సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధినేత వెంకటేశ్వరరావును దేవీచంద్ర ఘనంగా సత్కరించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు తోటాడ విద్యార్థుల ప్రయోగం ఎంపిక


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో తోటాడ హైస్కూల్ ఉపాధ్యాయులు

మునగపాక: మండలంలోని తోటాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు రూపొందించిన ప్రయోగం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై ంది. తోటాడ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు లావేటి హరిణి, సూరిశెట్టి రాంప్రకాష్‌ల స్మార్ట్ సీడ్ డ్రిల్లర్ కమ్ ఇరిగేటర్ ప్రయోగం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈనెల 9న కశింకోటలో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారు.

లావేటి హరిణి, సూరిశెట్టి రాంప్రకాష్‌ల తోటాడ హైస్కూల్‌లో ఉపాధ్యాయులు అభినందించారు. ఈ నెల 29,30 తేదీల్లో కేఎల్ యూనివర్సిటీ విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని హెచ్ఎం కుమార్ తెలిపారు. ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు సోమరాజును అభినందించారు. ఉపాధ్యాయులు ఎస్‌వీవీ పద్మావతి, భాస్కరరావు,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సోహం ఆశ్రమంలో ధన్వంతరి పూజలు

అనకాపల్లిటౌన్: బట్లపూడి గ్రామం సోహం ఆశ్రమంలో శుక్రవారం ధన త్రయో దశి వేడుకలు నేత్రర్వంగా జరిగాయి. పంచలోహ అన్నపూర్ణ మ్మ విగ్రహానికి పంచామృతాభిషేకం, ధన్వంతరి పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు.

విద్యార్థినులకు చెకుముకి పోటీలు


రాంబిల్లి కసూర్బా పాఠశాలలో చెకుముకి పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

రాంబిల్లి : స్థానిక కస్తూర్బా పాఠశాలలో శుక్రవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రమీల మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వం, సైన్సు పట్ల ఆసక్తి పెరగడానికి చెకుముకి పోటీలు దోహదపడతాయన్నారు.

జాతీయ స్థాయి యోగా పోటీలకు లయవర్ధన్


లయవర్ధన్

యలమంచిలి: జాతీయ స్థాయి యోగా పోటీలకు యలమంచిలి పట్టణం కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గొంతిన లయవర్ధన్ ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయుడు వై.వెంకటరమణ శుక్రవారం తెలిపారు. ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరంలో జరిగిన రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో లయవర్ధన్ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి యోగా పోటీలకు అర్హత సాధించాడు. ఈ నెల 23వ తేదీ నుంచి27 వరకు అగర్తలాలో జరిగే యోగాపోటీల్లో అండర్ 17 విభాగం పాల్గొనున్నాడు. లయవర్ధన్‌ను ఉపాధ్యాయుడు సి.హెచ్. వెంకటరావు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యులు అభినందించారు.